# జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది

- మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్
- జర్నలిస్టు శివప్రసాద్ కు ఘన సన్మానం



**టీ మీడియా జూన్ 19,పెద్దపల్లి బ్యూరో:**జర్నలిస్టు వృత్తి సమాజంలో అత్యంత విలువ కలిగినదని ఆ వృత్తి కత్తి మీద సాము లాంటిదని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య లు కు అన్నారు .పెద్దపల్లి జిల్లాలో ఇటీవల జరిగిన టి యు డబ్ల్యూ జె (ఐజేయు) జిల్లా కమిటీ ఎన్నికల్లో కాల్వ శ్రీరాంపూర్ మండల సూర్య దినపత్రికలో పనిచేస్తున్న బాలే శివప్రసాద్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పలువురు నాయకులు గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శివప్రసాద్ ను కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మార్కెట్ డైరెక్టర్లు ఎనగంటి రవి, ద్యాగేటి రామచంద్రం, దొమ్మటి రాజయ్య, తదితరులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివప్రసాద్ మరిన్ని పదవులు అధిరోహించాలని, సదా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలని కోరుకున్నారు, నిజాలను నిర్భయంగా వెలికి తీసే సూర్య దినపత్రికలో శివప్రసాద్ పనిచేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు బంగారు రమేష్,అటికం శంకర్ గౌడ్, దాసరి స్వామి, మొగిలి సదానందం, జనగామ రవి, నాయకులు గోలి సుధాకర్,నేదురు రమేష్, గీసరాజు ,సంజీవరెడ్డి, ఆషాడపు సురేష్, ఎండి రహీం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం ప్రారంభించాలి

## భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి






**టీ మీడియా, జూన్ 19, వనపర్తి బ్యూరో** :ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణం ప్రారంభించాలి. పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణం ప్రారంభించాలనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.గురువారం కొత్తకోట మండలంలోని వడ్డే వాట గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్ అనంతరం అదే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారుల ఇళ్లను సందర్శించారు. కంసలి పార్వతమ్మ భర్త కంసాలి సాంతన్న ఇంటిని సందర్శించిన కలెక్టర్ ఇల్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం ఇంకా ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. ప్రస్తుతం ఆషాఢ మాసం నడుస్తుంది రోజులు బాగాలేవు అందువల్ల ప్రారంభించలేదని పార్వతమ్మ సమాధానం ఇచ్చింది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని, త్వరగా ప్రారంభిస్తే బేస్మెంట్ పూర్తి కాగానే అందరితో పాటు మొదటి విడత లక్ష రూపాయలు ఖాతాలో జమ అవుతాయన్నారు. నిర్మాణం అయ్యే నాటికి విడతల వారిగా డబ్బులు ఖాతాలో జమ అయిపోతాయన్నారు. ఆషాఢం అని రోజులు బాగా లేవని మూఢ నమ్మకాలతోకాలాయపనచేయవద్దని,గడువులోపలఇంటినిర్మాణంప్రారంభించకుంటే మంజూరు అయిన ఇళ్లు సైతం రద్దు అవుతాయని తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని మూఢ నమ్మకాలతో కాలరాసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మొత్తం 23 ఇళ్ళు మంజూరు కాగా మూఢ నమ్మకాలతో చాలా మంది నిర్మాణం ప్రారంభించ లేదు. గ్రామంలో మిగిలిన వారి ఇంటిని కూడా కలెక్టర్ స్వయంగా వెళ్లి త్వరగా ముగ్గులు పోసి నిర్మాణం ప్రారంభించాలని సూచించారు.అనంతరం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసారు. డి. పద్మమ్మ భర్త నాగేష్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా గురువారం ముగ్గు పోసి భూమి పూజ పెట్టుకున్నారు. కలెక్టర్, తహసీల్దార్ స్వయంగా వెళ్లి భూమి పూజ చేసి పంచాయతీ సెక్రెటరీ ద్వారా జియో ట్యాగింగ్ చేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయించారు. వెల్టూరు గ్రామ పంచాయతీ భవనంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులతో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలో కలెక్టర్ మాట్లాడుతూ వెల్టూరు గ్రామానికి 34 ఇళ్ళు మంజూరు అయ్యాయని లబ్ధిదారులు అందరూ త్వరగా ముగ్గులు పోసుకొని నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత పొందిన ప్రతి అమ్మాయిని కళాశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలి.పదో తరగతిలో ఉత్తీర్ణత పొందిన ప్రతి అమ్మాయిని కళాశాలల్లో చేర్పించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురువారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి ఎంతమంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించారు వారు ఇప్పుడు ఏంచేస్తున్నారు అనే వివరాలు తెలుసుకున్నారు. 5 మంది అమ్మాయిలు కె.జి.బి.వి లలో చేరారని, ఇంకా 6 మంది అమ్మాయిలు ఉన్నారు ఉన్నారని ప్రధానోపాధ్యాయుడు చెప్పారు. అమ్మాయిలను కళాశాలలకు పంపకుండా బాల్య వివాహాలు చేసే ప్రమాదాలు ఉంటాయని, అందువల్ల ఖచ్చితంగా కళాశాలల్లో చేరే విధంగా ప్రధానోపాధ్యాయులు, పంచాయతి కార్యదర్శి బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు.పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసిన పట్టణ కాంగ్రెస్ శ్రేణులు**



**టీ మీడియా, జూన్ 19, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిన్నింటి రఘునాథ్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ దేశంలో కుల గణనను చేసి బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలన్న ఆశయంతో రాహుల్ గాంధీ తెలంగాణలో కులగణనను చేపట్టారని,దాన్ని అనుసరించి కేంద్ర ప్రభుత్వం కులగనన చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే ఆర్కే 4 గడ్డ ఏరియాలో ఐదు ఎకరాల స్థలమునందు స్మశాన వాటిక,డంపింగ్ యార్డ్ కార్మిక శాఖ మంత్రివర్యులు సాంక్షన్ చేయించారని, మున్సిపాలిటీలో అన్ని వార్డులలో మౌలిక సౌకర్యాల కల్పన కోసం 12 కోట్ల నిధులను శాంక్షన్ చేశారని, పనులు త్వరలోనే ప్రారంభించడానికి కృషి చేస్తామని తెలుపుతూ ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలను చెప్పారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యతను కల్పిస్తూ రాష్ట్ర జిల్లా బూత్ స్థాయిలలో కాంగ్రెస్ కార్యకర్తను కాపాడుకుని రానున్న రోజుల్లో తిరుగులేని శక్తివంతమైన పార్టీగా తీర్చిదిద్దడంలో అగ్రనేత రాహుల్ గాంధీ వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేయడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ జంగం కళ,గాండ్ల సమ్మయ్య సీనియర్ నాయకులు, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## బడి బాట ముగింపు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**టీ మీడియా, జూన్ 19, వనపర్తి బ్యూరో :** ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన చిన్నారెడ్డి.ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించిన బడి బాట గురువారం ముగింపు కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ లోని చిలకలగూడ ప్రభుత్వ ప్రైమరీ ఆంగ్ల మీడియం స్కూల్ లో జరిగిన ఉత్సవంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రైమరీ స్కూల్ చిన్నారులతో చిన్నారెడ్డి అక్షరాభ్యాసం చేయించారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు కూడా హాజరై చిన్నారులకు ఆశీర్వదించారు. కన్నుల పండువగా ఈ కార్యక్రమం సాగింది.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా శాఖను బలోపేతం చేయడంతోపాటు విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తే ఆయన పాఠశాల రూపురేఖలు మారిపోతాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు. చిలకలగూడ ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం. మల్లికార్జున్ రెడ్డి గారు స్కూల్ కోసం చేస్తున్న కృషిని చిన్నారెడ్డి కొనియాడారు. మాతృ భాషతో పాటు ఆంగ్ల, హిందీ భాషల్లో విద్యార్థులకు విద్యా బోధన, భాషా పరిజ్ఞానం ఉండాలని, ఉపాధ్యాయులు అందు కోసం పాటు పడాలని చిన్నారెడ్డి సూచించారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడం, స్కూల్స్ తిరిగి తెరిచేలోపే యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు అందించడం రేవంత్ రెడ్డి తీసుకున్న గొప్ప నిర్ణయాలని చిన్నారెడ్డి అన్నారు. విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చని, ప్రభుత్వ స్కూల్ లో చదువుకుని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్య ప్రకాష్, డిప్యూటీ డి. ఈ. వో. శ్రీధర్, ఎం ఈ వో మదన్ మోహన్ రెడ్డి, అమ్మ కమిటీ అధ్యక్షులు ప్రేమదేవి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి**



**టీ మీడియా ,జూన్ 19 ,మెదక్ జిల్లా ప్రతినిధి** :మెదక్ నియోజకవర్గ పరిధిలోని పాపన్నపేట్ మండలం గాంధారిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విశ్వాస రెడ్డి గారి తండ్రి గారి అకాల మరణం వార్త స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వారిని వారి కుటుంబసభ్యులను పరామర్శించడం జరిగింది .కార్యక్రమంలో పి.వెంకట్రామిరెడ్డి,విఠల్ రెడ్డి, నరేందర్ రెడ్డి,పి.దుర్గ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి,రామచందర్ రెడ్డి ,గురువారెడ్డి,మధుసూదన్ రెడ్డి,కిష్ట రెడ్డి,చంద్ర శేఖర్, హైమద్, నర్సింలు,ఏసుదాసు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**టీ మీడియా , జూన్ 19, పెద్దపల్లి బ్యూరో:**కాల్వశ్రీరాంపూర్మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో .రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ పెద్దలు పలువురు నాయకులు మాట్లాడడం జరిగింది.కొన్ని మతకత్వ పార్టీలు మాట్లాడుతున్నాయి దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సిద్ధిచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీబడుగు బలహీన వర్గాలకు ప్రతి పేదవాడు కూడా గూడు నీడ ఉండాలని ఆలోచనతోటి కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుండగా అంతకుముందు గత ప్రభుత్వాలు నిధులు నియామకాలు వాళ్ళ లబ్ధి కొరకు ప్రాజెక్టులు కట్టుకున్నారు తప్ప ప్రజల కోసం కాదు... జై రాహుల్ గాంధీ జై జై రాహుల్ గాంధీ ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగాజనవేన సదయ్య, లంక సదయ్య ఏం డి మునీర్మాదాస్ సతీష్ బంగారి రమేష్ వైస్ చైర్మన్ రాజమల్లు డైరెక్టర్ ఎనగంటి రవి, రామచందర్,జిన్నా రామచంద్ర రెడ్డి,బద్రి, మొగిలి సదానందం, గీసా రాజయ్య,ఎం డి రహీం, నరేష్ శ్రీధర్, సురేష్, సాగర్మోటం రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన

**౨ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**



**టీ మీడియా, జూన్ 19, వనపర్తి బ్యూరో :** గోపాలపేట మండల బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు ఎండి.గౌస్ నూతన గృహప్రవేశానికి బుద్దారంలోని తన నివాసంలో హాజరైన వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ , వనపర్తి జిల్లా బీఆర్ఎస్ యువ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి వారి వెంట బిళ్ళకంటి రాజు,యస్.శ్రావణ్ కుమార్, మాజీ ఎంపిటీసీ అర్రు శ్రీదేవి విష్ణు,మన్సూర్, మహేష్, వంశీ,రాహుల్,సుబ్బు,ఏషమోని శేఖర్, లచ్చ గౌడ్,నందిమల్ల యాదయ్య, పానుగంటి రాము, కుర్వ లక్ష్మయ్య, బొగ్గు కుర్మయ్య, అమర్నాథ్,మల్లెల రాజు తదితరులు ఉన్నారు.

## వృద్ధాశ్రమంలో రాహుల్ గాంధీజన్మదిన వేడుకలు

**- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**




**టీ మీడియా, జూన్ 19, వనపర్తి బ్యూరో** : తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్ల చిన్నారెడ్డి ఆదేశానుసారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంల వృద్ధాశ్రమంలో 54 వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేకు కట్ చేసి ఆశ్రమంలో వృద్ధులకు తినిపించడం జరిగింది. అదేవిధంగా వృద్ధులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగినది.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి చిరకాల కోరిక అని తెలిపారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేపట్టి విభిన్న రాష్ట్రాలలో విభిన్న జాతులు విభిన్న ప్రజల యొక్క మనోభావాలను వాళ్ళ యొక్క అవసరాలను అడిగి తెలుసుకుని పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మనవడిగా రాజీవ్ గాంధీ కుమారుడిగా కాకుండా ఒక ప్రజానాయకుడిగా ప్రజల యొక్క సమస్యలు తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ ప్రాణ హాని ఉందని తెలిసి కూడా భారత్ జోడోయాత్ర మొదలుపెట్టారని వారికి విశేష స్పందన కలిగిందని గాంధీ కుటుంబం ఎప్పుడు ప్రజల కోసమే నిరంతరం కృషి చేస్తుందని రైతులకు రుణమాఫీ 21 వేల కోట్లు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్నిదని తెలిపారు కొనియాడారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కమ్మర్ మియా,మైనార్టీ అధ్యక్షులు సమద్మియా, రాగి వేణు, ఎండి బాబా, వేనయ్య చారి, కోళ్ల వెంకటేష్, జానంపేట నాగరాజు,లీలావతి, పెండెం మన్యం యాదవ్, మండల అధ్యక్షులు నారాయణ, మధుసూదన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సురేష్ గౌడ్,మాజీ సర్పంచ్ సిరివాటి సురేష్, మాజీ సర్పంచ్ కొండన్న, పాండురవ్ రాములు కుమార్ గౌడ్, శేఖర్ రావు, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, నాగార్జున, అసెంబ్లీ అధ్యక్షులు రాగి అక్షయ్, చరణ్ ఎత్తం, వెంకటేశ్వర్ రెడ్డి,ఆసిఫ్ సేవాదళ్ అధ్యక్షులు జానకి రాములు, అబ్దుల్లా, ధ్యారపోగు విజయబాబు, లక్ష్మయ్య, నందిమల్ల రాములు, వాకిటిబాలరాజు, రాంబాబు, రాంజీ నాయక్, సహదేవుడు, బెక్కరి వెంకటేష్, దార పోగు శివ, శివకృష్ణ, ఇర్షాద్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శిని పరామర్శించిన.ఇనగాల



**టీ మీడియా, జూన్ 19, వరంగల్ బ్యూరో:**నడికుడ గ్రామానికి చెందిన మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం నాన్న దుప్పటి సాంబయ్య దశదిన ఖర్మ కార్యక్రమం లో పాల్గొని కుటుంబసభ్యులను పరామర్శించిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి.కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, కూడ్ల మలహార్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక కాయానికి నివాళులర్పించిన

**ఎం.డి ఆఫ్రోజ్ ఎంఐఎం మండల అధ్యక్షులు**



**టీ మీడియా, జూన్ 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ 11వ వార్డు కి చెందిన గుండ్రాతి కూరమూర్తి గుండ్రాతి లక్ష్మీ అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. ఇట్టి విషయాన్ని తెలుసుకొని పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పులా మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.

## పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

**-పాల్గొన్న పిఎసిఎస్ మాజీ చైర్మన్**



**టీ మీడియా ,జూన్ 19, మెదక్ జిల్లా ప్రతినిధి:**శంకరంపేట్ మండలం గజగట్లపల్లి గురువారం నాడు గ్రామంలో నిర్వహించిన పోచమ్మ తల్లి గ్రామ దేవతల ఉత్సవాల్లో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ కందుకూరి శ్రీహరి మాట్లాడుతూ పోచమ్మ తల్లి కృపతో గ్రామ ప్రజలందరూ ఆనందంగా ఉండాలినీ పోచమ్మ తల్లి కృపతో గ్రామ ప్రజలు అందరూ సుఖంగా సుభిష్టంగా సుఖ శాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యాలతో అమ్మవారి కృప తో పోచమ్మ తల్లి దేవతల కరుణ కటాక్షలతో బాగా వర్షాలు సమృద్ధిగా కురిసి బాగా పంటలు బాగా పండాలని మాజీ పిఎసిఎస్ చైర్మన్ కందుకూరి శ్రీహరి మాట్లాడారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ పిఎ సి ఎస్ చైర్మన్ ను కందుకూరి శ్రీహరిని శాలువాతో ఘనంగా సన్మానించారు

**ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు**

చీకోటి పోచయ్య మాజీ వార్డ్ మెంబర్ ధర్పల్లి రాములు చీకోటి పెద్ద రాములు చీకోటి దుర్గయ్య చీకోటి పోచయ్య చికోటి రాములు చికోటి పెద్దింటి రాములు చికోటి పెద్దింటి పెంటయ్య చికోటి పెద్ద రమేష్ చికోటి బాబు చికోటి పెద్ద ఎల్లం చికోటి మహేష్ చీకోటి శంకర్ చికోటి కిష్టయ్య రెడ్డిపల్లి అన్న సారం బాబు పాపయ్య చీకోటి ప్రకాష్ చికోటి పెద్దింటి నర్సింలు చికోటి అశోక్ చికోటిచిన్న ఎల్లం చికోటి గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు పత్రాలు

**-అందజేసిన జిల్లా కాంగ్రెస్అధ్యక్షులు**



**టీ మీడియా ,జూన్ 19, మెదక్ జిల్లా ప్రతినిధి:** నర్సాపూర్ పట్టణంలో 6వ,7వ వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల గృహ నిర్మాణానలకు భూమి పూజ చేసిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి,మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి నాణ్యమైన, పక్కా ఇళ్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి,నర్సాపూర్ పిఎ సిఎస్ చైర్మెన్ రాజు యాదవ్, శివ్వంపేట్ పిఎ సిఎస్ చైర్మెన్ వెంకటరామిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, రషిద్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్,మహిళ నాయకురాలు వినోద, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, నర్సాపుర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, నర్సింలు సుధీర్ కుమార్ గౌడ్,సాగర్, అశోక్, మల్లేష్ యాదవ్, నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొనారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**టీ మీడియా, జూన్ 19 ,మెదక్ జిల్లా ప్రతినిధి** :యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణహత్నూర మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డిహత్నూర మండల్ దౌల్తాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా దౌల్తాబాద్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులతో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాదవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రావడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు చిన్నారులతో జరుపుకోవడం చాలా సంతోషమని ఆయన తెలిపారు అదేవిధంగా కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీజీ పుట్టిన రోజు సందర్భంగా చిన్నారులకు కేక్ కటింగ్ చేయించి బిస్కెట్లు అరటి పండ్లు యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం చాలా సంతోషమని ఆయన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు యూత్ కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సాయి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు మణిదీప్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మధు యూత్ కాంగ్రెస్ నాయకులు సోయల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఫారుక్ చోటు శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నవీన్ వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల ప్రారంభం






**టీ మీడియా,జూన్ 19, గోదావరిఖని** :పరికిపండ్ల నరహరి ఐఏఎస్,తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ, జ్ఞాపకార్థంగా బసంత్ నగర్లో గురువారం వాలీబాల్ టోర్నమెంట్ను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌశిక హరి,బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కార్మిక సంఘాల నేత మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, మాజీ ఎమ్మెల్యే కొరుకంటి చందర్,బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉషా, అతిథులుగా పాల్గొన్నారు.వారు యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్,వరంగల్,నిజామాబాద్ జిల్లాల నుండి వాలీబాల్ జట్లు పాల్గొంటున్నాయి.క్రీడల ప్రోత్సాహం కోసం ఈ పోటీలు ఎంతో ఉన్నాయని నిర్వాహకులు తెలియజేశారు.పోటీలో పాల్గొంటున్న ప్రతి జట్టుకూ శుభాకాంక్షలు,ఈ విజయవంతం చేయడానికి అందరూ భాగస్వాములవ్వాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈఓ రమేశ్ బాబు,అడిషనల్ సీఈఓ మిట్టపల్లి రాజేంద్ర కుమార్,డిప్యూటీ సీఈఓ కీర్తి నాగార్జున,ఫౌండేషన్ సభ్యులు పరికిపండ్ల రాము,పరికిపండ్ల లక్ష్మణ్,సోము శ్రీనివాస్,జాగిరి శ్రీకాంత్,టోర్నమెంట్ నిర్వాహకులు కమలాకర్ రెడ్డి,శ్రీనివాస్,తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్,పెద్దపల్లి వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు



**టీ మీడియా, జూన్ 19, వనపర్తి బ్యూరో:** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి మున్సిపల్ పరిధిలో 21వ వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా ద్యారపోగు వెంకటేష్ టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్,వార్డు మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ, గంధం మహేష్,ఈరపోగు అంజి, లక్ష్మి అందరూ ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వార్డులో ఏ సమస్య ఉన్న పట్టించుకోకుండా పది సంవత్సరాలు ప్రజలని మోసం చేశారు ఇప్పుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు పచ్చని ప్రజా పాలనలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గెలిపించుకున్న తర్వాత సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు కానీ, కరెంటు స్తంభాలు కానీ, ప్రభుత్వ పథకాలు గాని మాకు అందుతున్నాయి అని కాలనీవాసులు తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**టీ మీడియా, జూన్ 19, మెదక్ జిల్లా ప్రతినిధి:** గురువారం కలెక్టర్ టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పేదవారి ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన ఈ పథకం జిల్లాలో క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఉన్నారని, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉంటూ పనులు నిర్వహిస్తున్నారని గ్రామపంచాయతీలలో సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ పనులలో వేగంగా చేపట్టుటకు చైతన్యపరచాలని, సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇసుక తదితర సౌకర్యాలను నిబంధనల మేరకు కల్పించుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారుప్రత్యేక అధికారులు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వార్డు అధికారులు హౌసింగ్ రెవెన్యూ పంచాయతీరాజ్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాలను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయుటకు కృషి చేయాలని ఆయన కోరారు.

## పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ

**-ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**టీ మీడియా, జూన్ 19 ,మెదక్ జిల్లా ప్రతినిధి:** గురువారం మెదక్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కోవిడ్ వార్డును ఎమ్మెల్యే సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎ. సునీత దేవి, ప్రొఫెసర్ డా. లోకేష్ ఇతర వైద్యాధికారులు వైద్య సిబ్బందితో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన కోవిడ్ వార్డును లాంఛనంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు.12 ఐసోలేటెడ్ పడకలతో కూడిన ఈ వార్డు,ప్రారంభించడం జరిగిందని,ఈ ప్రాంతంలో కోవిడ్ సంబంధిత కేసుల పునరుద్ధరణను ఎదుర్కోవడానికి ముందు జాగ్రత్త చర్యలుచేపడుతున్నట్లు వివరించారు. తద్వారా ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి మరియు ప్రజారోగ్య అత్యవసర పరిస్థితుల కోసం సంసిద్ధతను నిర్ధారించడానికి వైద్య ఆరోగ్యశాఖ పనిచేస్తుందన్నారు పేర్కొన్నారు. అంకితభావంతో ప్రజారోగ్య పరిరక్షణకు విస్తృత సేవలు అందిస్తున్నవైద్యులు, నర్సులు మరియు ఆసుపత్రి సిబ్బంది. అంకిత భావాన్ని ప్రశంసించారు ప్రజారోగ్యంపై అప్రమత్తత, సకాలంలో చర్యలు మరియు పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల సమాజాన్ని రక్షించడంలో చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభించబడిన ఈ వార్డు పూర్తిగా పనిచేస్తోంది రోగులు వైద్య సిబ్బంది భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారుఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**టీ మీడియా, జూన్ 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన ప్రియతమ జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.వనపర్తి పట్టణంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా వనపర్తి పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్,వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మైనార్టీ జిల్లా నాయకులు ఎండి రహీం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆదిత్య, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గంధం కృష్ణ బాబు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ అందరు కలిసి కేక్ కట్ చేసి భావి భారత ప్రధాని రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ అభిమానులకు కేకు తినిపించి పార్టీ నాయకులు ఒకరికొకరు కేకు తినిపించుకొని రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్స్, ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ, మహిళ,సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్,మత్స్యకార, వికలాంగుల,ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్,ఐఎన్టియుసి వర్ఫ్ బోర్డ్ సభ్యులు అన్ని వార్డుల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## వీధి కుక్కల స్వైరవిహారం




**టీ మీడియా ,జూన్ 19, చిన్నచింతకుంట :** మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం వడ్డేమాన్ గ్రామంలో బుధవారం రాత్రి వీధికుక్కలు స్వైరవిహారం చేశాయి. గ్రామంలో దాదాపు 15 మందిపై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీధుల్లో ఉన్న చిన్నారుల నుంచి వృద్ధుల వరకు గాయపరిచాయి. ద్విచక్ర వాహనదారుల వెంట పడి మరీ కరిచాయి. తీవ్రంగా గాయపడ్డ వారిని చికిత్స కోసం ఏరియా ఆసుపత్రికి తరలించారు తెలిపారు. కుక్కలు వీధుల్లో విపరీతంగా పెరగడంతో విద్యార్థులు, చిన్నారులు, మహిళలు వీధుల్లోకి రావడానికి భయపడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి కుక్కల కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు.

## రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు

**టీ మీడియా జూన్ 19మంథని:** ముత్తారం మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భారత భావి ప్రధాని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దొడ్డ బాలాజీ మాట్లాడుతూ బిజెపి అరాచక పాలన ఎండగడుతూ అనునిత్యం ప్రజల కోసం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తూ భారతదేశ ఉజ్వల భవిష్యత్తు కొరకు వర్షం మరియు చలి ని లెక్కచేయకుండా భారత్ జోడో యాత్ర చేపట్టి పేద ప్రజల మనసును గెలుచుకున్న ఘనత రాహుల్ గాంధీకే దక్కిందని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అనుము సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి గౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రత్న కొమురయ్య, మరియు కాంగ్రెస్ నాయకులు ఆకోజ్ అశోక్, తాటిపాముల శంకర్, గుడి కొండాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు లక్కం రాజు తదితరులు పాల్గొన్నారు




## బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్



**టీ మీడియా ,జూన్ 19 ,దేవరకద్ర :** ప్రతిష్టాత్మకమైన బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ మరియు దాని అనుబంధ సంస్థల ఏర్పాటుకు సంబంధించి నేడు దేవరకద్ర మండలంలోని చౌదర్ పల్లి - బస్వాయి పల్లి గ్రామ శివారులలోని ప్రభుత్వ భూమిని అధికారులు మరియు డి ఆర్ డి ఎల్ శాస్త్రవేత్తలతో కలిసి పరిశీలించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా దేవరకద్రకు విచ్చేసిన జనరల్ ఆఫ్ బ్రహ్మోస్ డైరెక్టర్ డాక్టర్ జైతీర్థ్ జోషి గారికి, డి ఆర్ డి ఎల్ డైరెక్టర్ డాక్టర్ జి ఏ శ్రీనివాస్ మూర్తి, బ్రహ్మోస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. సాంబశివ ప్రసాద్ కు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే జియంఆర్. ఈ మిస్సైల్ యూనిట్ దేవరకద్ర నియోజకవర్గం లో పెట్టాలని దీంతో మహబూబ్నగర్ జిల్లాకి గర్వకారణం అని యువతకు ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు.

## చెక్కులు పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి



**టీ మీడియా ,జులై 19 ,నర్వ:** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ప్రొసిడింగ్ మరియు కళ్యాణ లక్ష్మి సి ఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి. మంత్రి మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కచ్చితంగా ఇస్తామని పేదలను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఎనర్జీఎస్ ద్వారా మూడు కోట్ల ఇందిరమ్మ క్యాంటీన్ అంబులెన్స్ ఇచ్చామని నర్వ మండల కేంద్రంలో ఐదు పాయింట్ 25 ఎకరాలలో కాలేజీ మరియు క్రీడా కారులకు గ్రౌండ్ ఇస్తున్నామని మంత్రి అన్నారు. మున్నూరు కాపు సంఘం నాయకులు మంత్రి శ్రీహరికి సన్మానం చేశారు. మండల కేంద్రంలోని వాల్మీకి గుడిలో పూజలు చేసి, వాల్మీకులను ఎస్సీలో కలపాలని వాల్మీకులు వినతిపత్రం ఇచ్చారు. అంతకుముందే మహిళల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తోపాటు వివిధ శాఖల అధికారులు నర్వ మండలం తాసిల్దార్ మల్లారెడ్డి, నర్వ మండల ఎంపీడీవో శ్రీనివాస్ నర్వ మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ నింగి దేవేందర్ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ జగన్మోహన్ రెడ్డి, శవంత్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎస్పీ



**టీ మీడియా ,జూన్ 19 ,మెద్ జిల్లా ప్రతినిధి :** దేశ వ్యాప్తంగా జరుగుతున్న సైబర్ నేరాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ పోస్టర్ ను తయారు చేయించారు.జిల్లా ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు ముఖ్యమైన ప్రదేశాలలో ఈ వాల్ పోస్టర్ ను ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారుజిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు .అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మేము బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాం అని చెపి బ్యాంక్ అకౌంట్ వివరాలు అడుగితే చెప్పకూడదు. ఆన్ లైన్ షాపింగ్ చేసేటప్పుడు నమ్మదగిన వెబ్ సైట్లోనే చేయాలి.సైబర్ నేరగాళ్లు ఎలక్ట్రానిక్ వెహికల్స్ ఇతర వస్తువులను తక్కువ ధరకు అమ్ముతానుని సోషల్ మీడియా ( ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ హెూ ఎల్ ఎక్స్ ద్వారా ప్రకటనలు ఇచ్చి వస్తువును మీకు చూపించకుండా ముందుగా డబ్బులు వసూలు చేసి మిమ్మల్ని మోసం చేస్తారు. వస్తువును భౌతికంగా చూడకముందే డబ్బులు ఇవ్వరాదు..సైబర్ నేరగాళ్లు పోలీసులు లాగా వీడియో కాల్ లో మారువేషం వేసి మీరు కేసులో ఇన్వాల్వ్ అయ్యారని భయానికి గురిచేసి మీ దగ్గర డబ్బులు వసూలు చేస్తారు.మీరు గమనించాల్సింది ఏందంటే పోలీసులు వీడియో కాల్స్ ద్వారా విచారణ ఎప్పుడు చేయరు.లోన్స్ యాప్ ద్వారా లోన్ తీసుకోకూడదు. ఎందుకంటే లోనే కట్టిన కూడ (రీపేమెంట్) చేసిన తర్వాత కూడా మీ ఫోటోలను మార్ఫింగ్ చేసి మిమ్మల్ని వేధిస్తారు. లోన్ కోసం బ్యాంకును సంప్రదించండిసోషల్ మీడియా అకౌంట్స్ ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్ లలో ఫోటోలు ప్రైవేట్ గా ఉంచాలి లేనియెడల ఆ ఫోటోలు మార్ఫింగ్ చేసి మిమ్మల్ని వేధిస్తారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్ మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ శృహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ లు ప్రారంభోత్సవం

**-ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాగూర్**



**టీ మీడియా,జూన్ 19, గోదావరిఖని:** శారదా నగర్, రామ్ మందిర్,ఏరియాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపరచడానికి,రూ. రెండు కోట్ల 40 లక్షల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్లు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాగూర్ గురువారం ప్రారంభించారు.గతంలో మాటిమాటికి కరెంటు కట్టే ఉండేది కానీ తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడ కూడా కరెంటు కోతలు లేకపోవడం వల్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు.ఈ సబ్‌స్టేషన్లలో 8 మెగావాట్ల సామర్థ్యం గల రెండు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ ప్రజలకు నిరవధికంగా,ఒత్తిడిలేని విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది అని అన్నారు.ఇంతకుముందు 5 మెగావాట్లట్రాన్స్ఫార్మర్ద్వారా విద్యుత్పంపిణీజరుగుతుండగా, ఇప్పుడు 8 మెగావాట్ల ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు వల్ల విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుంది.ఇది పరిశ్రమలు,గృహాలవిద్యుత్ అవసరాలకు పెద్ద ఎత్తున తోడ్పాటుగా నిలవనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.ఈ సబ్‌స్టేషన్ల ద్వారా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం,అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## హిందూ రాష్ట్ర సభ రాష్ట్ర అధ్యక్షురాలిగా నారాయణదాసు జ్యోతి రమణ



**టీ మీడియా, జూన్ 19, వనపర్తి బ్యూరో :** హిందూ రాష్ట్ర సభ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా నారాయణదాసు జ్యోతి రమణ ని నియమిస్తూ నియామక పత్రం పంపించడం జరిగింది. నారాయణదాసు జ్యోతి రమణ తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా అధ్యక్షురాలిగా నియమితురాలవడం హర్షనీయం, రెండు తెలుగు రాష్ట్రాలలో సనాతన ధర్మం హిందూ సంప్రదాయం పెంపొందించాలని దేవాలయాల సందర్శన, చేస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలో టీమును విస్తరిస్తూ అన్ని జిల్లాలకు, మండలాలకు అధ్యక్షురాలను చేస్తూ రాష్ట్ర టీములను ఏర్పాటు చేస్తారని నమ్మకంతో హిందూ రాష్ట్ర సభ నేషనల్ ప్రెసిడెంట్ సౌపర్ణిక వాజేంద్రపురి స్వామీజీ, నేషనల్ మహిళా ప్రెసిడెంట్ గాయత్రీ చంద్రశేఖర్, నేషనల్ టీమ్ అందరికీ నారాయణదాస్ జ్యోతి రమణ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. వనపర్తి కౌన్సిలర్ గా, జాతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా, తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా సెక్రటరీగా, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కో ట్రెజరర్ గా పని చేస్తున్నారు.ఈ సందర్భంగా తనపై నమ్మకముంచి రెండు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షురాలుగా చేసినందుకు తన శాయశక్తుల కృషిచేసి హిందూ రాష్ట్ర సభ సభ్యులను నియమిస్తానని తెలియజేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బచ్చురాము రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షురాలుగా శ్రీమతి జ్యోతి రమణ ఎన్నికైనందుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసి తాను కూడా హిందూ రాష్ట్ర సభ ఏర్పాటుకు సహకరిస్తానని జ్యోతి రమణకి తెలియజేయడం జరిగింది.

## పరామర్శించిన ఆదిత్య




**టీ మీడియా, జూన్ 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలం సంబంధించిన మైనార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజీమ్ మల్కాపేట్ యశోద హాస్పిటల్ ట్రీట్మెంట్ పొందుతున్న విషయం తెలిసిన వెంటనే ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి గురువారం మల్కాపేట్ యశోద హాస్పిటల్ కు చేరుకొని అజిమ్ ను పరామర్శించి అక్కడ ఉండే డాక్టర్లను సంప్రదించి మెరుగైన వైద్యం చేయాలని చెప్పడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి నేను అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.

## కలెక్టర్ ని కలిసిన కోలన్ హన్మంత్ రెడ్డి



**టీ మీడియా, జూన్, 19,మేడ్చల్:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గా శ్రీ మను చౌదరి నూతనంగా నియమితులైన సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే. సుధీర్ రెడ్డి , కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మేవారికి పెనాల్టీ



**టీ మీడియా, జూన్ 19,మేడ్చల్:** సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ లో భాగంగా, దుండిగల్ మున్సిపల్ పరిధిలో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసారు, ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడే, కిరాణా షాపులు, హోటల్స్ , చికెన్ మటన్ దుకాణాలపై రైడ్ చేసి సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మేవారికి పెనాల్టీ విధించడం జరిగింది, అదేవిధంగా ప్లాస్టిక్ బదులు అందరూ జూటు బ్యాగులు చేతి కఱ్ఱ సంచులు వాడాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ జెసిబి చైన్ మిషన్ ప్రారంభోత్సవం

**-రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాగూర్**



**టీ మీడియా,జూన్ 19,గోదావరిఖని :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నగర అభివృద్ధి,పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు 15వ.ఫైనాన్స్ కమిషన్ నిధుల నుండి మంజూరైన నిధులతో,మినీ జెసిబి చైన్ మిషన్ ను కొనుగోలు చేయబడింది.ఈ యంత్రాన్ని ప్రధానంగా ఓపెన్ డ్రైన్ల శుభ్రత, నగరంలో ఎడతెరిపి లేని పారిశుద్ధ్య నిర్వహణకు వినియోగించనున్నారు.ఈ సందర్భంగా,మినీ జెసిబి చైన్ మిషన్ ను గురువారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాగూర్ రిబ్బన్ కట్ చేసి యంత్రాన్ని ప్రజల సేవకు అంకితం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రామగుండం నగరాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో మున్సిపల్ కార్పొరేషన్ పాత్ర ఎంతో మైళిక రాయిగా మారుతోందని,పారిశుద్ధ్య రంగాన్ని బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు,నేటి సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక మిషనరీ ఉపయోగించి,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలుగుతాం అని తెలిపారు.ఈ మినీ జెసిబి చైన్ మిషన్ ద్వారా ఓపెన్ డ్రైన్లను త్వరితగతిన శుభ్రపరచగలగడం, మానవ శ్రమను తగ్గించడం,పారిశుద్ధ్య పనులను వేగవంతంగా పూర్తిచేయడం,నగర శుభ్రత నిలబెట్టడం వంటివే కాక,నగర పౌరుల ఆరోగ్య పరిరక్షణకు కూడా ఇది పెద్ద మద్దతుగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ , కమిషనర్,మున్సిపల్ కౌన్సిలర్లు,నాయకులు అధికారులు,కార్మిక సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు కూడా ఈ యంత్రం ప్రారంభాన్ని స్వాగతించారు.కమిషనర్ మాట్లాడుతూ...ఇది మన కార్పొరేషన్ అభివృద్ధికి మరో ముందడుగు.తద్వారా ప్రజల అవసరాలను త్వరగా తీర్చేందుకు మున్సిపాలిటీ సిద్ధంగా ఉంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం శాసనసభ్యులు మున్సిపల్ అధికారులతో సమావేశమై నగరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రజా అవసరాలను గుర్తించి,నగర అభివృద్ధికి మరింత నిధులను రాబట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

**-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**




**టీ మీడియా, జూన్ 19,మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## బాల్య వివాహాలు,రహిత జిల్లాగా పెద్దపల్లి

**-హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన**



**టీ మీడియా,జూన్ 19, పెద్దపల్లి :** మార్చి 2026 నాటికి బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లి ప్రకటించాలని,ఆ దిశగా అధికారులు కృషి చేయాలని, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన తెలిపారు.గురువారం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బాలల హక్కుల సంరక్షణ పై, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాల నుంచి గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకం,6 సంవత్సరాల లోపు పిల్లలకు అందించే పౌష్టికాహారం,పూర్వ ప్రాథమిక విద్య తదితర అంశాలను అధికారులు వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన మాట్లాడుతూ...జిల్లాలో బాల్య వివాహాలను నివారించేందుకు పెద్దపెల్లి జిల్లాలో అధికారులు అద్భుతంగా పని చేస్తున్నారని,మార్చి 2026 నాటికి బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లి ప్రకటించాలని,ఆ దిశగా అధికారులు కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డిసిపి కరుణాకర్,జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి,ఎ సి పి,లు కృష్ణ,రమేష్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పనులు సకాలంలో పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**టీ మీడియా,జూన్ 19, పెద్దపల్లిబ్యూరో :** పెద్దపెల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టి.జి.డబ్ల్యూ.ఐ.డి.సి, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... టి.జి.డబ్ల్యూ.ఐ.డి.సి. ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.జడ్పిహెచ్ఎస్ రామగుండం పాఠశాలకు 40 లక్షలు సిఎస్ఆర్ నిధులు అందుబాటులో ఉన్నాయని, వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు.జిజిహెచ్ గ్రౌండ్ ఫ్లోర్ నందు 98 లక్షలతో మరమ్మత్తు పనులు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రతిపాదనలు పక్కాగా సమర్పించాలని కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.అనంతరం నిర్మాణంలో ఉన్న పెద్దపల్లి ఆసుపత్రిని సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్షకులు సంక్షేమ నాయకులు

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**




**టీ మీడియా, జూన్ 19,మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి 126- జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ కు చెందిన బి.వీరయ్య (37) తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్య చికిత్స కోసం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీ కె.పి.వివేకానంద్ ని సంప్రదించారు. ప్రజా సంక్షేమాన్ని ప్రథమ ప్రాముఖ్యతనిచ్చే ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించగా, స్థానిక మాజీ కార్పొరేటర్ జగన్ ఎల్.ఓ.సి.చెక్కును లబ్ధిదారుడు వీరయ్య కుటుంబానికి చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులు, మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అని, అర్హులైన ప్రతీ నిరుపేద కుటుంబం ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు పాపులు గౌడ్, సాజిద్, మైమూద్, ఆజమ్, మద్ది శ్రీనివాస్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.